# వివిధ ప్రక్రియలు- లక్షణాలు- వివరణలు

## 1. ఇతిహాసాలు

1. ఓ కాలంలో ఒక రాజవంశానికో లేదా జాతికో సంబంధించిన చరిత్రకాంశం కలిగింది?

జ. ఇతిహాసం

2. తొల్లిటి కథలు అని వేటినంటారు?

జ. ఇతిహాసాలు

3. ఇతిహాసాలకు ఉదాహరణలు?

జ. రామాయణం, మహాభారతం

4. ఏకనాయకాశ్రితమైన ఇతిహాసానికి ఏమని పేరు?

జ. పరక్రియ

5. ఒకే నాయకుడు కలిగిన ఇతిహాసమేది?

జ. రామాయణం

6. రామాయణం ఏ కోవకు చెందిన ఇతిహాసం?

జ. పరక్రియ

7. బహునాయకులు ఉన్న ఇతిహాసమేది?

జ. మహాభారతం

8. మహాభారతం ఏ కోవకు చెందిన ఇతిహాసం?

జ. పురాకల్పం

9. ఆదికావ్యం?

జ. రామాయణం

SAKSHI

10. కావ్యేతిహాసం ?

జ. మహాభారతం

11. సంస్కృత భారతం ఏ ప్రక్రియకు చెందుతుంది?

జ. శాస్త్రేతిహాసం

12. హైందవ సంస్కృతి కల్పతరువునకు ఇతిహాసాలు ఎటువంటివి?

జ. రసవత్ఫలాలు

13. సంస్కృత భారతాన్ని రచించిందెవరు?

జ. వేదవ్యాసుడు

14. సంస్కృత భారతానికి మరో పేరు?

జ. జయము(జయకావ్యం)

15. సంస్కృత భారతంలోని పర్వాల సంఖ్య?

జ. 100

16. ఆంధ్ర మహా భారతంలోని పర్వాలు?

జ. 18 పర్వాలు

17. మహాభారతాన్ని ఏమని కీర్తించారు?

జ. పంచమవేదం

18. భారతానికి ఏ గ్రంథం చేరడం వల్ల మహాభారతం అని పిలిచారు?

జ. హరివంశం